ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం, డిసెంబర్ 3, 2025 | పేజీలు : 5



- ముగిసిన నామినేషన్లు...
- ఇక ప్రచార వ్యూహాల్లో అభ్యర్థులు







# పల్లెలో వేడెక్కిన రాజకీయం

**నాగిరెడ్డిపేట్(ఎల్లారెడ్డి),డిసెంబర్02(ప్రజాజ్యోతి):**


గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఇప్పుడిప్పుడే రాజకీయాలు వేడెక్కుతున్నాయి.
రెండవ విడత నామినేషన్ పక్రియ మంగళవారంతో ముగిసింది. నాగిరెడ్డిపేట్ మండలంలో 27 గ్రామపంచాయతీలు, 232 వార్డు సభ్యులకు నామినేషన్లు స్వీకరించారు. మొదటి రోజు అంత హడావుడి లేకపోయినా రెండో రోజు నుంచి నామినేషన్లు జోరందుకున్నాయి. మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. మండలంలో సర్పంచ్ స్థానాలకు 98 నామినేషన్లు రాగా, 396 వార్డు సభ్యులకు నామినేషన్లు వచ్చాయి. మూడో తేదీన అభ్యంతరాలకు స్వీకరించి. 4వ తేదీన పరిశీలన, 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. 14వ తేదీన ఉదయం 07 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరగనున్నది. అదే రోజు ఫలితాలు ఉపసర్పంచ్ ను ఎన్నుకుంటారు. మంగళవారం నామినేషన్లకు చివరి రోజు ఉండడంతో నామినేషన్ల కోసం అభ్యర్థులు బారులు తీరి నామినేషన్లను దాఖలు వేశారు. సాయంత్రం 5 గంటల వరకు క్యూలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు జారీ చేసి నామినేషన్లకు అనుమతిచ్చారు.

మిగతా2లో..

# నకిలీ నోట్ల ముఠా సభ్యులపై పిడి యాక్ట్

- ఇద్దరి కీలక నిందితులపై పిడి యాక్ట్ అమలు
- పిడి యాక్ట్ కింద ఏడాది పాటు బెయిల్ లేకుండా జైల్లోనే నిర్బంధ ఉత్తర్వులు
- తరచూ నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ కఠినంగా అమలు
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర

•2లో



# సైబర్ నేరాలపై "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమం

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 2 (ప్రజా జ్యోతి)**

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఆరు వారాలపాటు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహణ పోలీస్ కమిషనర్ వెల్లడివెల్లడితెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో టిజిసి ఎస్ బి హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు , సైబర్ నేరాలపై

మిగతా2లో..



# పల్లెలో వేడెక్కిన రాజకీయం

మొదలైన దావతులు..

గ్రామపంచాయతీ ఎన్నికలతో రాజకీయాలు వేడె క్కాయి. ఆయా వర్గాల ప్రజల మద్దతు కూడగట్టేందుకు అభ్యర్థులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. కులసంఘాల వారీగా,యువకులను ఆకర్షించేందుకు అప్పుడే దావతులను మొదలుపెట్టారు. గ్రామాల్లో ఎవ రిని గెలిపిస్తే బాగుంటుందని చర్చ కూడా ప్రజల్లో మొదలైంది. డిసెంబర్ 05 తేదీ నాటికి నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా,తప్పనిసరిగా పోటీలో నిలవాలనుకునే అభ్యర్థులు గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈసారి తమకే మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరుతున్నారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పనులు చేస్తానంటూ వాగ్దానాలు గుప్పిస్తున్నారు. కొందరు అభ్యర్థులు బల నిరూపణ కోసం ర్యాలీలు నిర్వ హించి నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధానంగా జనరల్, బీసీలకు రిజర్వ్ చేసిన సర్పంచ్ స్థానాల్లో పోటీ తీవ్రంగా ఉంది. జనరల్ స్థానాల్లో ఓసీల కంటే ఎక్కు%ప్త% వగా బీసీలు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి చెందిన అభ్యర్థుల మధ్య పోటీ ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఇద్దరికీ పైగా నామినేషన్లు వేయగా,వారిని బుజ్జగించేందుకు నాయకులు రంగంలోకి దిగనున్నారు. ఓటర్లను తమ వైపునకు తిప్పుకొని ఎన్నికల్లో గెలుపొందేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని తహతహలాడుతున్నారు.

# సైబర్ నేరాలపై "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపట్టిన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" కార్యక్రమాన్ని నిజామాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సీసీపీఎస్ మంగళవారం విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ నగరంలోని వివిధ కళాశాలలు మరియు పాఠశాలల విద్యార్థులు, సైబర్ వారియర్స్, స్థానిక పెద్దలు, మరియు పోలీసు అధికారులు హాజరయ్యారు. ఇట్టి కార్యక్రమముమంగళవారం హైదరాబాదులోని సైబర్ సెక్యూరిటీ కార్యాలయం నుండి డిజిపి ప్రారంభించడం జరిగింది. నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ డివిజన్ లో ఇట్టి కార్యక్రమాలను అనునిత్యం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ఆరు వారాలపాటు ప్రచార కార్యక్రమంలునిర్వహించడం జరుగుతుంది. దీని ప్రధాన ఉద్దేశం అన్ని జిల్లాలలో పేదవారు మరియు ధనిక వారు అనే తేడా లేకుండా అందరూ ఈ సైబర్ నేరాలకు గురవుతున్నారన్నటువంటి ప్రధాన ఉద్దేశంతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది, ఇందులో భాగంగానే సైబర్ నేరాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మరియు నిపుణులు మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ మోసగాళ్లు అనుసరిస్తున్న నూతన పద్ధతుల గురించి విద్యార్థులకు మరియు ప్రజలకు వివరించారు. ముఖ్యంగా, ఆన్‌లైన్ ఫైనాన్షియల్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, సోషల్ మీడియా నేరాలు, ఓటిపి షేరింగ్ ప్రమాదాలు వంటి వాటి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" నినాదంతో, సైబర్ నేరాల బారిన పడకుండాతీసుకోవాల్సిన జాగ్రత్తలను, అనుమానాస్పద



లింకులను, కాల్స్‌ను ఎలా గుర్తించాలో తెలిపారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే, వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం యువతలో మరియు ప్రజల్లో సైబర్ నేరాల పట్ల అప్రమత్తతను పెంచడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ ట్రాఫిక్ ఏ.సి.పి శ్రీ మస్తాన్ అలీ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సి సి పి ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ముఖిద్ పాషా , సి. టి. సి ఇన్స్పెక్టర్ శ్రీ శివరాం , ఎస్.ఐ.పి ప్రవళిక , ఐ.టి. సెల్ యొక్క సిబ్బంది, నిజామాబాద్ లోని వివిధ కళాశాలల మరియు పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నకిలీ నోట్ల ముఠా సభ్యులపై పిడి యాక్ట్

కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 2. (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లాలో నకిలీ నోట్ల తయారీ%–%చలామణి ముఠాను కట్టడి చేయడానికి జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తోంది. ఈ చర్యల భాగంగా, కీలక నిందితులపై పిడి యాక్ట్ అమలు చేస్తూ, అంతర్రాష్ట్ర ముఠాలోని మరో ఇద్దరు కీలక సభ్యులపై నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది.

కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్ షాపులో రెండు నకిలీ ?500 నోట్లు వినియోగించిన కేసు సి ఆర్. నంబర్. 551/2025 యు/ఎస్ 179, 318(4) బి ఎన్ ఎస్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభమై, జిల్లా పోలీసులు తెలంగాణతో పాటు పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 11 మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఇప్పటికే లఖన్ కుమార్ దుబె (మధ్యప్రదేశ్), సత్యదేవ్ యాదవ్ (ఉత్తర్ ప్రదేశ్), సౌరవ్ దే (పశ్చిమ బెంగాల్) అనే ముగ్గురిపై పిడి యాక్ట్ అమలు చేయబడింది.

ఇదే కేసులో మరో ఇద్దరు నిందితులు

1. దివాకర్ చౌదరి, బ్రిజేష్ కుమార్ గుప్తా (తండ్రి నందలాల్, ఉత్తర్ ప్రదేశ్),
2. హరి నారాయణ భగత్, సంజయ్ (తండ్రి బిందిశ్వరి భగత్, పశ్చిమ బెంగాల్),

పై నిందితులు ప్రస్తుతం నిజామాబాద్ సెంట్రల్ జైల్లో నిర్బంధంలో ఉన్నారు. జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసిన పిడి యాక్ట్ ఉత్తర్వులను మంగళవారం 01.12.2025న ఇద్దరికి కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ నరహరి మరియు హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు అధికారులు అధికారికంగా అందజేశారు.

నకిలీ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, ఆర్థిక అస్థిరత సృష్టించే వారిని అరికట్టడంలో పిడి యాక్ట్ కీలకమైన చట్టం. ఈ ఉత్తర్వుల ప్రకారం నిందితులు ఒక సంవత్సరం వరకు బెయిల్ లేకుండా జైల్లోనే నిర్బంధంలో ఉండనున్నారు. నకిలీ కరెన్సీ నేరాలను పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు జిల్లా పోలీసులు ఉక్కుపాదంతో వ్యవహరిస్తున్నారని, ఇటువంటి తీవ్రమైన ఆర్థిక నేరాలపై ఎటువంటి సడలింపు ఉండదని అధికారులు స్పష్టం చేశారు.

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ,

"నకిలీ నోట్ల ముఠాలు అమాయక ప్రజలను మోసం చేయడంతో పాటు దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయగలవు. ఇలాంటి నేరగాళ్లపై కామారెడ్డి పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూనే ఉంటారు. నేరాలకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా జీవించడం ప్రతి ఒక్కరి ధర్మం" అని తెలిపారు.



## మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా రావుల ప్రభాకర్



మాచారెడ్డి డిసెంబర్ 2. (ప్రజా జ్యోతి)

మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శిగా మాచారెడ్డి మండలనికి చెందిన రావుల ప్రభాకర్ ను నియమిస్తూ రాష్ట్ర కార్యవర్గం నియామక పత్రాన్ని అందించింది. నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ అంజయ్య మంగళవారం నాడు రావుల ప్రభాకర్ కు జిల్లా కార్యాలయంలో అందించారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర రైతు విభాగం సంయుక్త కార్యదర్శి 25/7/25. నియామకం చేస్తూ తేదిన ఉత్తర్వులు జారీచేయనైనది. ఈ ఉత్తర్వులు పై తేది నుండి అమలులోకి వస్తాయనీ. తమరు మున్నూరు కాపు సంఘం తెలంగాణ, సంఘం నియమ నిబంధనలకు, రాష్ట్ర కమిటీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తూ మున్నూరు కాపుల సంక్షేమం ఐక్యత గురించి పాటు పడుతూ సమాజంలోని బహుజన కులాలతో సఖ్యతగా ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను అన్నారు. అనంతరం రావుల ప్రభాకర్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## మున్సిపల్ కు కొత్త కమిషనర్



ఆర్మూర్ డిసెంబర్ 2(ప్రజాజ్యోతి)


ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ గా మంద రవిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అవినీతి కేసులో ఏసీబీకి పట్టుబడిన రాజు స్థానంలో రవిబాబు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ కమిషనర్ గా పనిచేసి బదిలీపై ఆర్మూర్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో అధికారుల సహకారంతో రాజకీయ పక్షాల సహకారంతో ఆర్మూర్ ను అభివృద్ధి చేసుకుందామని, ఆర్మూర్ లో శానిటేషన్ను అభివృద్ధి చేసుకోవడానికి పనులు సకాలంలో చెల్లించాలని అలాగే పట్టణ ప్రజలు వ్యాపారస్తులు అభివృద్ధికి సహకరించాలని కోరారు. డిసెంబర్ 2, గాండీవం :–

ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ గా మంద రవిబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అవినీతి కేసులో ఏసీబీకి పట్టుబడిన రాజు స్థానంలో రవిబాబు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ కమిషనర్ గా పనిచేసి బదిలీపై ఆర్మూర్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో అధికారుల సహకారంతో రాజకీయ పక్షాల సహకారంతో ఆర్మూర్ ను అభివృద్ధి చేసుకుందామని, ఆర్మూర్ లో శానిటేషన్ను అభివృద్ధి చేసుకోవడానికి పనులు సకాలంలో చెల్లించాలని అలాగే పట్టణ ప్రజలు వ్యాపారస్తులు అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఆఫ్లైన్ ద్వారా అందిన సమాచారం సర్పంచులు 137 వార్డు మెంబర్లు 529

నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 2 (ప్రజా జ్యోతి)

నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలంలోరెండో విడత సాదరణ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ మంగళవారంతో ముగిసింది. ఇప్పటివరకు సిరికొండ మండలంలో సర్పంచ్ లకు 137 వార్డు సభ్యులకు 529 నామినేషన్లు వచ్చినట్లుగా ఆఫ్లైన్ ద్వారా తెలిసిందని ఎంపీడీవో కే ఆర్ మనోహర్ రెడ్డి తెలిపారు. దీన్నిటీ పోల్ ఆన్లైన్ ఇంటర్ చేసినప్పుడు మాత్రమే కరెక్ట్ ఫిగర్ చెప్పగలుగుతామని అన్నారు. బుధవారం స్క్రూటీంన్ ఉంటుంది వ్యాలీడ్ నామినేషన్ రేపు సాయంత్రం ఐదు గంటల తర్వాత బోర్డుపై అతికించుతామని ఎంపీడీవో కే మనోహర్ రెడ్డి తెలిపారు.



# దివ్యాంగుల ప్రతిభ వెలుగులోకి





## గాంధారి మండలంలో ఆటల పోటీలకు విజయవంతమైన శ్రీకారం

**గాంధారి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో దివ్యాంగులైన విద్యార్థుల కోసం నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీలకు మంగళవారం విద్యాశాఖ అధికారి శ్రీహరి శుభారంభం చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్న ఈ క్రీడా పోటీలు ఉత్సాహపూరితంగా జరిగాయి.ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ, “దివ్యాంగుల ఆటలు అంటే కేవలం క్రీడలు కాదుబీ వారిలోని ప్రతిభను వెలికితీసే వేదిక. ఆత్మవిశ్వాసం, పట్టుదల పెంపొందించడంలో ఇవి కీలకం. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు ఉన్నాయనే సందేశాన్ని ఈ పోటీలు బలంగా చెబుతాయి” అని పేర్కొన్నారు.క్రీడా కార్యక్రమాలతోపాటు, భవిత ప్రత్యేక పాఠశాలలో ఫిజియోథెరపీ శిబిరాన్ని డాక్టర్ స్వాతి నిర్వహించారు. దివ్యాంగుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన ఈ శిబిరం తల్లిదండ్రులు, విద్యార్థుల్లో మంచి స్పందన పొందింది.డిసెంబర్ 3వ తేదీ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ప్రత్యేక ఉపాధ్యాయులు పెంటయ్య, విజయ్, సాయన్న తెలిపారు. దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం ???స్వీకరించే విధంగా జరుపుకోవాలని వారు తల్లిదండ్రులను కోరారు.మండల స్థాయి ఈ పోటీలు దివ్యాంగులలో కొత్త ఉత్సాహం నింపడంతోపాటు, వారి సామాజిక భాగస్వామ్యానికి వంతు చేల్చాయి.

# అనుమతులు లేకుండా కల్లు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు

### -ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్02(ప్రజాజ్యోతి):**

ఎలాంటి అనుమతులు లేకుండా కల్లు విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ సీఐ షాకీర్ అహ్మద్ అన్నారు.మంగళవారం మండలంలోని చినూర్,గోలిలింగాల గ్రామాల్లో గల కల్లు దుకాణాలను తనిఖీ చేసి,శాంపిల్స్ లను సేకరించారు.అలాగే వాడి గ్రామంలో తనిఖీలు నిర్వహించగా గ్రామానికి చెందిన మల్లాగౌడ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా కల్లు దుకాణాన్ని నిర్వహిస్తుండంతో అక్రమంగా ఏర్పాటు చేసిన కల్లును పారబోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా కల్లు దుకాణాలు ఏర్పాటు చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల కేంద్రంలో ఉన్న మద్యం దుకాణాన్ని జనావాసాల మధ్య నుంచి తరలించాలని గ్రామస్థులు పిర్యాదు చేసారని,అట్టి ఫిర్యాదుపై విచారణ కొనసాగుతుందని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్యం దుకాణం నుంచి 100 మీటర్ల పరిధిలో ఆలయాలు,ప్రార్థన



మందిరాలు,పాఠశాలలు ఉండకూడదని తెలిపారు.విచారణ అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

# నామినేషన్ ర్యాలీలా లేదు.. విజయోత్సవ ర్యాలీలా ఉంది

### మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయం

### జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు

**పిట్లం డిసెంబర్ 2( ప్రజాజ్యోతి)**

పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు, నాయకులు, అభిమానుల కోలాహలం ఉత్సాభహం చూస్తుంటే ఇది నామినేషన్ ర్యాలీలా లేదని, ఇది విజయోత్సవ ర్యాలీల ఉందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత రావు అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా పిట్లం కాంగ్రెస్ సర్పంచ్ బలపర్చిన అభ్యర్థి కుమ్మరి శేఖర్ నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కార్యకర్తలు, నాయకులతో కలిసి భారీ ర్యాలీగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మాట్లాడుతూ.. ర్యాలీ చూస్తుంటే కుమ్మరి శేఖర్ గెలుపు ఖరారు అయినట్లు అన్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులకు ప్రచార అస్త్రాలు అని.. ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించడానికి సిద్దంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో ప్రవీణ్ కుమార్



**దోమకొండ డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి)**

ఈరోజు మన దోమకొండ మండలం లో అన్ని పోలింగ్ స్టేషను పరిశీలించడం జరిగింది ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు త్రాగునీరూ, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్ల సౌకర్యం ,మరియు వికలాంగులకు ట్రై సైకిల్ సౌకర్యం ఏర్పాటు చేయుటకు సంబంధిత పంచాయతీ కార్యదర్శిలను ఆదేశించారు మరియు గ్రామ పంచాయతీల వారీగా పోలింగ్ స్టేషన్ గుర్తించి నంబర్ కూడా వేయించడం జరుగుతుంది ఓటర్లకు ఎలాంటి అసౌకర్యాలు ఉండకుండా అన్ని విధాల చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. చింతమాన్పల్లి, ముత్యంపేట గ్రామాలను ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సందర్శించారు.

## సిద్దాపూర్ తాండలో శ్రీశ్రీశ్రీ శివ పంచాయతన సహిత దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం ఘనంగా ఊరేగింపు





**గాంధారి డిసెంబర్ 02(ప్రజాజ్యోతి)**



సిద్దాపూర్ తాండలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ శివ పంచాయతన సహిత దుర్గాదేవి ఆలయ ప్రథమ వార్షికోత్సవ మహొత్సవం రెండవ రోజు వైభవంగా నిర్వహించారు. గ్రామంలో విగ్రహాల పల్లకి ఊరేగింపును ప్రత్యేక ఆకర్షణగా మార్చుతూ సర్పంచ్ బాల్ సింగ్ స్వయంగా పల్లకిని భుజాలపై మోసి ఊరేగింపుకు నేతృత్వం వహించారు.డీజే సాంగ్స్, ఆట పాటలు, సాంప్రదాయ నృత్యాలతో తాండా వాతావరణం ఉత్సాహంతో నిండిపోయింది. గ్రామానికి చెందిన ఆడపడుచులు, మహిళలు బోనం ఎత్తుకుని సంప్రదాయ శైలిలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో సరిచంద్ మహారాజ్, మోతీలాల్ మహారాజ్, మాజీ సర్పంచ్ దశరథ్, ఛత్రు నాయక్, గాజీరాం, కన్నా నాయక్, బార్థి నాయక్, బామన్ సూరత్ రామ్, జీవ జీవన్, రాజేష్, జేతు గళాయి, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ఆడపడుచులు తదితరులు పాల్గొన్నారు.సర్వత్రా భక్తి, అంకితభావం, గ్రామ సమిష్టి భాగస్వామ్యం కనువిందు చేసిన ఈ కార్యక్రమం తాండా సాంస్కృతిక శోభను మరింతగా ప్రతిబింబించింది.

# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

## విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

**గాంధారి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి)**

కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స చేయడం అత్యంత అవసరమని ఆప్టాల్మిక్ ఆఫీసర్ హరిప్రసాద్ తెలిపారు. గాంధారి మండలంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “కంటి సమస్యలను చిన్నవిగా భావించరాదు. సమయానికి పరీక్షలు చేయించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉంది” అని హెచ్చరించారు. విద్యార్థుల దృష్టి లోపాలను ముందుగానే గుర్తించేందుకు ఈ శిబిరం ఉపయోగం అవుతుందని చెప్పారు. పరీక్షల్లో మొబైల్, స్క్రీన్ వినియోగం ఎక్కువగా ఉండటం వల్ల చిన్నారుల్లో కంటి సమస్యలు పెరుగుతున్నాయని హరిప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించి పిల్లల్లో స్క్రీన్ టైమ్ తగ్గించాలని ఆయన సూచించారు. ప్రాథమిక దశలోనే పోషకాహార లోపం, దృష్టి సంబంధిత సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం



ద్వారా కంటి సమస్యలను నియంత్రించవచ్చని వైద్యులు తెలిపారు. విద్యార్థులు వరుసగా పరీక్షలు చేయించుకుంటూ శిబిరం విజయవంతంగా కొనసాగింది. మండల స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షా కార్యక్రమం పాఠశాలల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

# కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధానరహదారిపై చిరుతపులి

**ఎల్లారెడ్డి, డిసెంబర్, -2(ప్రజా జ్యోతి)**

కామారెడ్డి జిల్లా లింగంపేట,ఎల్లారెడ్డి అటవీ ప్రాంతంలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలో చిరుత పులి ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులు గమనించగలరు. కామారెడ్డి నుంచి ఎల్లారెడ్డి వస్తున్న ఆర్టీసీ బస్సు ఎల్లారెడ్డి మండలం కొట్టాల్ సమీపంలో వద్ద చిరుత పులిని గమనించిన ఆర్టీసీ డ్రైవర్ బస్సును ఆపివేయగా బస్సులో ఉన్న ప్రయాణికులు ఇది గమనించి వారి మొబైల్ ఫోన్లలో చిరుత కదలికలను వీడియో తీశారు. ప్రస్తుతం ఆవీడియో నెట్టింట వైరల్ గా మారింది. అన్ని వాట్సఅప్ గ్రూప్ లలో చెక్కర్లు కొడుతుంది. కాగా రెండు రోజుల క్రితం మెంగారం గ్రామం వద్ద చిరుత ఎల్లారెడ్డి- కామారెడ్డి ప్రధాన రహదారిని దాటుతుండగా పోలీసులు మొబైల్ ఫోన్లో ఫోటోలు తీయగా ఆ ఫోటోలు సైతం వైరల్ గా మారాయి. ఇంతవరకు బాగానే ఉన్నా చిరుత పులి సంచారంతో మేంగారంతో పాటు లింగంపేట అటవీ ప్రాంతానికి దగ్గర గా ఉన్న శివారు గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎల్లారెడ్డి- లింగంపేట మధ్య రాత్రి పూట ప్రయాణం చేయాలంటే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.



## గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థుల వినతి



**గాంధారి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేక విఘాతం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేసిన విద్యార్థులు మంగళవారం ప్రిన్సిపాల్ గంగారామ్‌కు వినతిపత్రం అందజేయడం జరిగిందని ఏబీవీపీ మండల కన్వీనర్ రామ్ చరణ్ తెలిపారు. పారిశుధ్య కార్మికుడు లేకపోవడంతో క్యాంపస్ పరిసరాలు అశుభంగా మారుతున్నాయని, బాలురు%-%బాలికలు తరగతులకు హాజరయ్యే విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. టాయిలెట్లు పనికి రాకపోవడం, తాగునీటి సదుపాయం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని విద్యార్థులు పేర్కొన్నారు. త్వరితగతిన పారిశుధ్య సిబ్బందిని నియమించి, తాగునీటి వ్యవస్థను పునరుద్ధరించి, అత్యవసర మౌలిక సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల వినతిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపాల్ గంగారామ్ హామీ ఇచ్చారు.

## ఎదురెదుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు డీ

### -ఒకరు మృతి,మరొకరి పరిస్థితి విషమం



**నాగిరెడ్డిపేట్,డిసెంబర్02(ప్రజాజ్యోతి):**



ఎదురెదుగా వస్తున్న రెండు ద్వికచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటన మంగళవారం నాగిరెడ్డిపేట్ మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం నాగిరెడ్డిపేట గ్రామానికి చెందిన నీరుడి పోశెట్టి తన వ్యవసాయ పొలం వద్దకు వెళు తుండగా,లింగంపేట మండలం శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన మున్నూరు మహేందర్(30) గోపాల్ పెట్ కు పని నిమిత్తం ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తుండగా మండలంలోని గోపాల్ పెట్ -లొంకలపల్లి మార్గం మధ్యలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇరువురి తలకు తీవ్ర గాయాలు కావడంతో 108 అంబులెన్స్ సహాయంతో క్షతగాత్రులను వెంటనే వైద్య నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మున్నూరు మహేందర్ మృతి చెందాడని,పోశెట్టిని మెరుగైన వైద్య నిమిత్తం హైదరాబాద్ తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## గాంధారిలో సర్పంచ్ అభ్యర్థిగా ఆకుల కల్పన చంద్రశేఖర్ నామినేషన్





**గాంధారి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి)**

గాంధారి గ్రామ సర్పంచ్ పదవికి అభ్యర్థిగా ఆకుల కల్పన చంద్రశేఖర్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, కుల సంఘాల ప్రతినిధులు తదితరుల ఆధ్వర్యంలో ర్యాలీగా వచ్చిన ప్రజాసాగరంలా నామినేషన్ కార్యక్రమం కాసేపు సందడిగా మారింది. నామినేషన్ వేయడానికి వచ్చిన ఈ భారీ జనసమ్మర్ధం గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబించిందని స్థానికులు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, శాంతి%-%సామరస్యాలు ప్రధాన అజెండాగా ఉండాలని ఆశాభావంతో ప్రజలు చంద్రశేఖర్‌కు సంఘీభావం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఎన్నికల వేడిలో గ్రామం మొత్తం ఒక్కటై నిలిచిన ఈ నామినేషన్ కార్యక్రమం ఎన్నికల పోరుకు మరింత రసవత్తరతను తెచ్చింది.

## కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**ఎల్లారెడ్డి, డిసెంబర్- 2 (ప్రజా జ్యోతి)**




ఎల్లారెడ్డి పట్టణంలోని ఇనందర్ గల్లి నివసించే రేష్మ అనే మహిళ తన భర్త నజీమ్ తరచుగా మద్యం సేవించి వేధిస్తుండడంతో డయల్ 100కు కాల్ చేసింది. సమాచారం అందుకున్న వెంటనే పెట్రోల్ కార్ సిబ్బందిలోని సాయికిరణ్ అనే కానిస్టేబుల్ ఘటనాస్థలానికి చేరుకొని పరిస్థితిని అర్థం చేసుకొని నజీమ్‌ను శాంతింపజేయడానికి ప్రయత్నించారు. అయితే, నజీమ్ ఆగ్రహంతో విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా, ఇంట్లో ఉన్న కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించాడు. వెంటనే అప్రమత్తమైన కానిస్టేబుల్ దాడి నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఎల్లారెడ్డి పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజారెడ్డి, ఎస్సై బొజ్జ మహేష్ అన్నారు. విధుల్లో ఉన్న పోలీసులపై ఎవరైనా దురుసుగా ప్రవర్తించినా, లేదా దాడికి యత్నించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్లారెడ్డి సీఐ రాజా రెడ్డి, ఎస్సై బొజ్జ మహేష్ హెచ్చరించారు.

## ప్రజల ఆశీర్వాదమే నా బలం

### -మరోసారి సేవకు సిద్దమైన మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్

**గాంధారి, డిసెంబర్ 02 (ప్రజాజ్యోతి)**



గాంధారి గ్రామ సర్పంచ్ పదవికి మాజీ సర్పంచ్ మమ్మాయి రేణుక సంజీవ్ యాదవ్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు, ఆలోచనతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు” అని తెలిపారు. గ్రామాభివృద్ధినే ధ్యేయంగా చేసుకున్నానని, ప్రజలు మరోసారి ఆశీర్వదిస్తే గ్రామంలోని ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కుల, మత, జాతి భేదాలు లేకుండా ప్రతి ఒక్కరినీ సమాన దృక్కోణంతో సేవ చేయడం తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాలకోసం కాదు, నిస్వార్థ ప్రజాసేవ కోసం ముందుకు వస్తున్నానని, సర్పంచ్‌గా మరో అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అన్ని వర్గాల ప్రజలకు చేరువై సమగ్ర అభివృద్ధి పనులు చేపడతానని హామీ ఇచ్చారు. అమూల్యమైన ఓటుతో తనను గెలిపించి ఆశీర్వదించాలని రేణుక సంజీవ్ యాదవ్ గ్రామ ప్రజలను కోరారు

# ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 2 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల అండ్ కళాశాలలో విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో మాక్ పోలింగ్ (ఆదర్శ ఎన్నికలు) కార్యక్రమాన్ని విశిష్టంగానిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయుల సమన్వయంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల

నాయకుడిని ఎన్నుకోవడం కొరకు విద్యార్థులు నాయకులుగా,ఓటర్లుగా, పోలింగ్అధికారులుగా,పరిశీలకులుగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశంపొందారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బ్యాలెట్ పేపర్లు, ఓటర్ల జాబితాలు, పోలింగ్ బూతుల నిర్వహణ,ఓటింగ్ విధానం, ఓటర్ స్లిప్పులు ఫామ్ 17 ఏ లు ఎలక్ట్రోరల్ రోల్,ఓటు హక్కు ప్రాముఖ్యత వంటి అంశాలను శిక్షణాత్మకంగా వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు ఎంత విలువైనదో విద్యార్థులకు స్పష్టంగా అర్థమయ్యే విధంగా ఈ మాక్ పోలింగ్ కార్యక్రమంరూపొందించబడింది. పాఠశాలప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ "విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల విధానం మరియు పౌర బాధ్యతలపై అవగాహనపెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. భవిష్యత్తు ఓటర్లుగా వారు బాధ్యతగా వ్యవహరించేందుకు ఇది మంచి అనుభవం" అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో



పాఠశాల నాయకుడిగా ఐదుగురు విద్యార్థులు పోటీలో నిలబడగా నూనావత్ దివాకర్ ను ప్రత్యక్ష ఓటింగ్ బ్యాలెట్ విధానం ద్వారా పాఠశాల నాయకుడిగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మాక్ పోలింగ్ పూర్తైన అనంతరం విద్యార్థులలో ఎన్నికలపై ఆసక్తి, అవగాహన మరింత పెరిగినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళాబృందం వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం






**ఇందల్వాయి, డిసెంబర్ 02,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గారి ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల మేఘ్యా నాయక్ తాండ గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎస్సై సందీప్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు నాటికలు పాటల రూపంలో వివిధ సామాజిక అంశాలపై విలువైన సందేశాలు అందించడం జరిగిందని అన్నారు. ఓటు విలువ తెలుసుకో ఆత్మసాక్షా నిజమైన నాయకుడు ఓటు వేయండి అంటూ పాటల రూపంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. సైబర్ మోసాల నుండి రక్షణ కోసం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు వినియోగం చేసిన వారిపై చట్టపరమైన శిక్షలు ఉంటాయని మాదకద్రవ్యాల కు యువత దూరంగా ఉండాలని అందరూ కూడా అన్నదమ్ముల శాంతియుతంగా కలిసిమెలిసి జీవించాలని సమాజంలో జరుగుతున్న నేరాలు చట్టాలపై అవగాహన అవగాహన ఉండాలని సూచించారు. మహిళలు ఏవైనా ఆసౌకర్యానికి గురైనప్పుడు రక్షణ కోసం సి టీం నంబర్లకు కాల్ చేసి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలో కళాబృందం వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం డంపింగ్ యార్డ్ పరిశీలన

**నిజామాబాద్ డిసెంబర్, 2 (ప్రజా జ్యోతి)**

ఇందూర్ అర్బన్ అసెంబ్లీ పరిధిలోని నాగారం డంపింగ్ యార్డ్‌ను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మంగళవారం పరిశీలించారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం, ఈ డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు బయో-మైనింగ్ ద్వారా శుభ్రపరిచే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. డంపింగ్ యార్డుల్లో పేరుకుపోయిన చెత్త వల్ల పరిసరాలకు చాలా సమస్యలు వస్తాయి. ఈ చెత్తను తొలగించడానికి బయో-మైనింగ్ పద్ధతి ఉపయోగిస్తున్నారు. దీనివల్ల పాత చెత్తను వేరు చేసి, శుభ్రపరచి, భూమిని తిరిగి ఉపయోగించుకునేలా చేస్తారు.

మొదట చెత్తపై ప్రత్యేక ద్రావణం పిచికారీ చేసి వాసనలు తగ్గిస్తారు. తర్వాత ట్రమ్మెల్ యంత్రం ద్వారా చెత్తను మూడు భాగాలుగా వేరు చేస్తారు- ఎరువుగా ఉపయోగించే భాగం, కట్టడ పనులకు పనికొచ్చే భాగం, మరియు ఫ్యాక్టరీల కోసం ఇంధనంగా ఉపయోగించే %=ణఖీ.

%మొత్తం 3,51,500 మెట్రిక్ టన్నుల చెత్తను శుద్ధి చేసే ప్రక్రియ త్వరలోనే పూర్తి అవుతుందని అధికారులు వివరించారు.

ప్రస్తుతం 2 మిషిన్లు పనిచేస్తుండగా, అదనంగా మరో 2 మిషిన్లు అవసరం పడతాయి అవి త్వరలోనే అందుబాటులోకి వస్తాయి. ఈ చర్యలతో ప్రాంతం శుభ్రపడి, నాగారం డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనున్నది. శుభ్రమైన, ఆరోగ్యకరమైన ఇందూర్ నా లక్ష్యం - ఆ దిశగా పనులు వేగంగా జరుగుతున్నాయి.



# సిరికొండలో నామినేషన్ల తుది రోజు హీట్
# మండల కేంద్రం రద్దీతో మోగిపోయింది!



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 2 (ప్రజాజ్యోతి)**

సిరికొండ మండల కేంద్రంలో %-%మంగళవారం నామినేషన్ల దాఖలు చివరి రోజు కావడంతో మండల కేంద్రం ఎన్నికల సందడితో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే సర్పంచి, వార్డ్ సభ్యుల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి భారీ సంఖ్యలో తరలి వచ్చారు. నామినేషన్ కేంద్రం దగ్గర రద్దీ ఏకంగా ఊపిరి పీల్చుకోనీయని స్థాయికి చేరుకుంది. అభ్యర్థులు వరుసగా బారులు తీరుతుండటంతో కార్యాలయం ఎన్నికల వాతావరణంతో రగిలిపోయింది. నినాదాలు, ట్రాఫిక్, హడావుడిఅన్ని కలసి మండల కేంద్రాన్ని ఎన్నికల క్షేత్రంగా మార్చాయి. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి రద్దీని నియంత్రించారు.

సమర్పించిన టోకెన్ల ప్రకారం నామినేషన్ల పరిశీలన సాయంత్రం 7 గంటల వం-కు కొనసాగనుంది. గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరిన మంగళవారం, సిరికొండ మొత్తం ఎన్నికల రంగంలో రంగరించినట్టే కనిపించింది.

# ధర్పల్లి చివరి రోజు ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల ప్రక్రియ.




**ధర్పల్లి: డిసెంబర్ /2 (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల భాగంగా రెండో విడత నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ధర్పల్లి.గ్రామపంచాయతీకి సర్పంచ్ పదవి కొరకు 14 సెట్లు నామినేషన్ వేసిన అభ్యర్థులు, వార్డ్ మెంబర్ల కొరకు 54 సెట్లు దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది రేపు స్క్రూటీనిలో ఎన్ని పోతాయో అని టెన్షన్ పడుతున్న నామినేషన్ వేసిన అభ్యర్థులు

**తగ్గేదే లేదంటున్న చేరుతండ ,,మోదిన్ సాబ్ బాయి తాండ వాసులు ..**

ప్రజా జ్యోతిలో వచ్చిన వార్తను చూసిన అధికారులు జరుగుతున్నది ఏమిటో అని ఎన్నికల అబ్జర్వర్ వచ్చి వారిని కలవడం జరిగిందిమాట తప్పిన వారితో కలిసి పని చేయ0 అంటూ చేరుతండ వాసులు సర్పంచ్ పదవికి గాని, వార్డ్ మెంబర్ పదవి గాని ఒక్కరు కూడా నామినేషన్ వేయకుండా అక్కడినుంచి వెళ్ళిపోయారు

# విస్తృత తనిఖీలు చేపట్టిన స్పెషల్ ఆఫీసర్లు.

**ఇందల్వాయి, డిసెంబర్ 02,( ప్రజా జ్యోతి న్యూస్ ):**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టిన డీపీటీ మేడం ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ దగ్గర ఎస్.ఎస్.టి టీం విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో వుంది కావున ప్రయాణికులు చేసేవారు ఎవరైనా 50.000/-రూపాయల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లరాదని అయన తెలిపారు. బంగారం తీసుకెళ్లినా సరైన పత్రాలు వెంబడే తెచ్చుకోవాలని తెలిపారు. లేని యెడల అటువంటి నగదు బంగారం సీజ్ చేస్తామని తెలిపారు. సీసీ ఉదయ్. కానిస్టేబుల్ ప్రశాంత్ కెమెరామెన్లు పాల్గొన్నారు

